
నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# దమ్మే వరిదో..




- టికెట్ రేసులో ఆశావాహులు
- ఎవరికివారే ప్రయత్నాలు షురూ
- ప్రధాన పార్టీల్లో అలజడి
- కుల సమీకరణల్లో బిజీబిజీ
- నిజామాబాద్ అర్బన్ రసవత్తరం

**సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికార ప్రతిపక్షాలు కత్తులు నూరుతున్న సమయాన.. మాటల తూటాలు పేలుతున్న పరిస్థితుల్లో.. బీ ఫారం కోసం ఎత్తులు పైఎత్తుల పోరాటంలో ఆశావాహ అభ్యర్థుల పాచికలు రసవత్తరంగా మారాయి. స్వపక్షంలోనే విపక్షం కనిపిస్తోంది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు.. శాశ్వత మిత్రులూ ఉండరనే నానుడి నిజం చేస్తూ.. నాయకులు పావులు కదుపుతున్నారు.. ఎవరికివారే రాజకీయాలు నేరుపుతున్నారు.. ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పరిస్థితి మరింత వేడెక్కుతోంది.**

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

ఏ జిల్లా రాజకీయాల్లో నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మినీ ఇండియాగా నగరాన్ని పిలుస్తారు. తెలుగువాళ్లతోపాటు గుజరాతీ, మరాఠీ, కన్నడ, రాజస్థానీ జనాభా అధికంగా ఉంటుంది. సర్వమతాల ప్రజలు నివాసం ఉంటున్నారు. మున్నూరు కాపులు, పద్మ శాలీలు, మైనార్టీలు, ఎస్సీ కుటుంబాలు గెలుపు ఓటము లను శాసించే స్థాయిలో ఉంటాయి. నగరం నుడాగా మారాక 3,72,350ల జనాభా, 71,641 నివాస గృహాలు, సుమారు 2.40లక్షల ఓటర్లు ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నాలుగు కులాలు, ముస్లింల ఓట్లే కీలకం అవుతు న్నాయి. 2009 వరకు నిజామాబాద్ మండలం సైతం నిజా మాబాద్ నియోజకవర్గంలోనే ఉండేది. నియోజకవర్గాల పున ర్విభజనలో నిజామాబాద్ మండలం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కలిసింది. నిజామాబాద్ నగరం కాస్త నిజా మాబాద్ అర్బన్ నియోజకవర్గంగా ఏర్పడింది. దీంతో రాజ కీయ సమీకరణాలు చాలా మారిపోయాయి.

### కదనోత్సాహంలో కారు:

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం జిల్లా కేంద్రం కావడంతో ఆశావాహ అభ్యర్థుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రధాన పార్టీలన్నింటిలో టికెట్ ఆశావాహులు ఎక్కువయ్యారు. అధికార పార్టీ టిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే గణేష్ గుప్తా బలమైన అభ్యర్థిగా ఉన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే కావడం ఆయనకు కలిసోచ్చే అంశం. అయితే అర్బన్‌లో మున్నూరు కాపుల ప్రాబల్యం ఎక్కువనే విషయం తెలిసిందే. గత ఎనిమిదేళ్లుగా మున్నూరు కాపు వ్యక్తి ఎమ్మెల్యేగా లేకపోవడాన్ని వీరు జీర్ణించుకోలేక పోతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే అయితే నగరంపై తమ ఆధిపత్యం ఉంటుందని, గతంలో మాదిరిగా తమ ప్రాబల్యం చాటుకోవచ్చని అనుకుంటున్నారని వినికిడి. ప్రస్తుతం ఏ ము న్నూరు కాపు తర్వలో చూసిన, ఇవే మాటలు వినిపిస్తున్నాయని చెవులు కొరుక్కుంటున్నారు. ఈ పరిస్థితుల్లోనే రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్, మున్నూరు కాపు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల లలిత కొత్త చర్చకు కేంద్ర బిందువు అయ్యారు. కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో వనభోజనాల మహోత్సవాన్ని ఆమె ఘనంగా నిర్వహించారు. దీంతో ఆకుల లలిత అర్బన్ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా ఉండొచ్చనే ప్రచారం జోరందుకుంది. ఈ కార్యక్రమం జరిగిన మూడు రోజులకే అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞత ర్యాలీ అంటూ నగరంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. అంతటితో ఆగని ఎమ్మెల్యే గణేష్ గుప్తా ఆర్యవైశ్య సంఘానికి రూ.25 లక్షల విరాళమిచ్చి, తన తండ్రి బిగాల కృష్ణమూర్తి పేరుతో నూతన భవన నిర్మాణం జరిగేలా చూశారు. దీంతో అధికార పార్టీలో ఒక్కసారిగా రాజకీయ వేడి రాజుకున్నట్టయిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయినా పాత వాళ్ళకే మళ్ళీ టికెట్ ఇస్తామని, క్షేత్ర స్థాయిలో పని చేసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం సిట్టింగ్ అభ్యర్థులకు ఊరటనే చెప్పొచ్చు. అదేసమయంలో టికెట్ ఆశించే వాళ్లకు కొంత ఇబ్బందికరమనే అనుకోవచ్చు.

### కమలధారి ఎవరో..?

మరోవైపు బిజెపి పరిస్థితి మరోలా ఉంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన యెండల లక్ష్మీనారాయణ రెండుసార్లు అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచారు. బిజెఎల్పీ పదవి నిర్వహించారు. ఇదే సామాజిక వర్గానికి చెందిన ఎంపీ అరవింద్ అర్బన్ నివాసియే. అనతి కాలంలోనే పార్టీలో బలమైన నేతగా ఆయన ఎదిగారు. రాష్ట్ర రాజకీయాల్లో బల మైన నేతగా పేరున్న ఆయన తండ్రి డీఎస్ ఆశీస్సులు ఎంపికి కలిసొచ్చే అంశమే. మరోవైపు పార్టీ రాష్ట్ర నాయకుడు ధన్ పాల్ సూర్య నారాయణ ప్రస్తుతం చురుగ్గా వ్యవహరిస్తున్నారు. టికెట్ ఆశిస్తూ అరవింద్‌కు మద్దతుగా కార్యక్రమాలు చేస్తు న్నారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండటం, విహెచ్‌పీ ఆశీస్సులు మెండుగా ఉండటం తనకు కలిసొస్తుందని అనుకుంటున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు కలిసోస్తాయని భావిస్తున్నారు. తాజాగా పార్టీ ఆశావాహుల అభ్యర్థుల ఆసక్తి తెలుసు కున్నప్పుడు అర్బన్ నుంచి పోటీ చేయడానికి యెండల లక్ష్మీ నారాయణ, ధన్ పాల్ సూర్య నారాయణ, పోతన్కర్ లక్ష్మీ నారాయణ, న్యాలం రాజులు పోటీకి తాము సిద్దమని తెలి పారు. దీంతో రాజకీయ వేడి పార్టీలో కనిపించింది.

### హస్తవాసి కలిసొచ్చేనా..?

స్థానికంగా గత వైభవం కలిగిన కాంగ్రెస్ పార్టీలో విచిత్ర పరి స్థితులు నెలకొన్నాయి. పార్టీలో పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా డి.శ్రీనివాస్ జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. అప్పుడే అర్బన్ ఆయన అడ్డాగా మారింది. రాజ కీయాలను శాసించే సమయంలోనే అయన వరుసగా ఓడిపోవడం స్థాని కంగా పట్టుజారేలా చేసింది. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిస్థితులు సైతం ఆయనను కొంత డైలమాలో పడేశాయనే చెప్పొచ్చు. అయినా మున్నూరు కాపు సామాజిక వర్గంలో తన పట్టు ఇంకా కొనసాగిస్తున్నారు. ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వయంగా డీఎస్ ఇంటికొచ్చి పరామర్శించడం ఆ పార్టీతో ఆయనకున్న అనుబంధానికి గట్టి సూచిక. అలాగే తన పెద్ద కొడుకు, నిజామాబాద్ నగర మొదటి మేయర్ ధర్మపురి సంజయ్ సైతం రేవంత్ రెడ్డిని కలిసి హస్తం గూటికి చేం దానికి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. అనివార్య పరి స్థితుల్లో ఆ కార్యక్రమం వాయిదా పడింది. స్థానిక కాంగ్రెస్ ఆశావాహులే ఆయన రాకను అడ్డుకున్నారనే గుసగుసలు ఉన్నాయి. మరోవైపు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అర్బన్ పై పట్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. మరో మారు పోటీకి అస్త్ర శాస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాడు. జాతీయ నాయకులతో సంబంధాలు తనకు కలిసొస్తాయని భావిస్తున్నారు. గౌడ సామాజిక వర్గం మద్దతుతో బిసి కార్డు కలిసొస్తుందని అనుకుంటున్నారు. బీసీ సామాజిక వర్గం నుంచే పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు సైతం టికెట్ రేసులో ఉన్నాడని అంటున్నారు. ఎన్ఎస్‌యుఐ నగర, జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నగరంలో పట్టు సంపాదించాడు. ఇదే కలిసొస్తుందని ఆయన ఆలోచనని అనుచరుల మాట.

### ఎంఐఎం ఏం చేస్తుందో..?

మైనారిటీ వర్గాల్లో ఎంఐఎం ఓటు బ్యాంకు కొట్టి పారే యలేనిది. పోటీ చేసిన ప్రతి సందర్భంలో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో డిప్యూటీ మేయర్ పదవి వీరే పొందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 30 వేల ఓట్లు తగ్గకుండా ఖాతాలో వేసుకుంటున్నారు. వచ్చే ఎన్ని కల్లో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొబ్బి లి నర్సయ్య ఈ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గం ఓట్లకు తోడుగా మైనారిటీ ఓట్లు పడితే తన విజయం నల్లేరుపై నడకేనని భావిస్తున్నారు. క్రీడా, ప్రజా, యువజన, కుల, ఇతర సంఘాలతో తనకున్న అనుబంధం, వ్యక్తిగత పరిచయాలు, మైనారిటీ ప్రాంతంలో తనకున్న కేబుల్ వ్యవస్థ పట్టు కలిసొస్తుందనే నమ్మకంతో ఏంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీని ఇప్పటికే కలిశారు. తను చెప్పదలు చుకున్నది చెప్పారు. మరోవైపు డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్ సైతం టికెట్ రేసులో ఉన్నారని అంటున్నారు. మరో ఇద్దరు ముఖ్య మైనారిటీ నాయకులు సైతం రేసులో ఉన్నట్టు వినికిడి. బీఎస్పీ నుంచి ఇప్పటి వరకు ఎవరి పేరు వినపడకున్నా, పోటీలో ఎవరో ఒకరు నిలబడతారని అంటున్నారు. గతంలో మహతి రమేష్ ఈ పార్టీ గుర్తుపై పోటీ చేశారు. మళ్ళీ ఆయనే పోటీలో ఉంటారా? లేదంటే ఆర్మూర్ నుంచి పోటీ చేస్తారా అనేది ఆసక్తిగా మారింది. ఇలాంటి ఆసక్తికర రాజకీయ పరిణామాల నేపథ్యంలో 'ఏమో గుర్రం ఎగరావచ్చు' అన్నట్టు.. ఏ రాజకీయ పార్టీ, ఏ అభ్యర్థి నిజామాబాద్ అర్బన్ పై జెండా ఎగరేస్తారో వేచి చూడాల్సిందే.

## నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### మేయర్ దండు నీతు కిరణ్

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



నిజామాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ దండు నీతు కిరణ్ అన్నారు. ఈ మేరకు శనివారం 45 డివిజన్‌లో రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత శ్రీనివాస్, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**




నిజామాబాద్ నగరంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు నిజా మాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనం గా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు పులి జైపాల్, అధ్యక్షులు దండు శేఖర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి కీర్తి కుమార్, బక్కోల గంగాధర్, చంద్రకాంత్, శేఖర్, సందూర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన న్యాయవాదులు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**




జాతీయ న్యాయ దినోత్సవం సం దర్భంగా హైదరాబాద్ లోని కేశవ నిలయంలో న్యాయవాది పరిషత్ ఆధ్వ ర్యంలో జరిగిన సెమినార్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి భీమప్ప నగేష్ ను నిజామాబాద్ న్యాయవాదులు ఘనంగా సన్మా నించారు. కార్య క్రమంలో పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్మోహన్ గౌడ్ రాజ్ కుమార్' సుబేదార్ న్యాయవాదులు బిట్ల రవి వసంత్ రావు సృజన్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నీకి ఎంపిక

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ ఈ నెల 27 నుంచి డిసెంబర్ వరకు 4 వరకు జరగనున్న జాతీయస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీకి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రాకేష్ ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బొబ్బిలి నరేష్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని సంఘ ప్రతి నిధులు అభినందించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

నిజామాబాద్ పూలాంగ్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ దండు నీతు కిరణ్, సిపి కేఆర్ నాగరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీని సీపీ నాగరాజ్, మేయర్ దండు నీతూ కిరణ్ జెండా కిరణ్ ప్రారంభించారు. కార్య క్రమంలో మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐకెఎంఎస్ నాయకుల అరెస్ట్



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ఛలో రాజ్ భవన్ పిలుపు నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో పోలీసులు ఏఐకెఎంఎస్ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి దాటాక ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బి. దేవరాం, జిల్లా కార్యదర్శి సిహెచ్ సాయగౌడ్ తదితరులు ఉన్నారు. కాగా వీరి అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు.

## కామారెడ్డిలో 28న ఉద్యోగ మేళా

**కామారెడ్డి, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఈనెల 28 ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి షబా తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ముత్తూట్ ఫైనాన్షియల్ కంపెనీలో వివిధ ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ గది నం. 121లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే మౌఖిక పరీక్షలకు హాజరుకావాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

### సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి





**బాన్సువాడ, నవంబర్ 26, ప్రభాతావార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి శనివారం స్పష్టం చేశారు. అంతకు ముందు పట్టణంలోని మాతా–శిశు ఆసుపత్రిలో ఎం సి హెచ్ నూతనంగా ఏర్పాటు చేసిన టిఫా స్కానింగ్ మిషన్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి, పాల్గొన్న డిఎంహెచ్ ఓ లక్ష్మణ్ సింగ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీనివాస ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది, బాన్సువాడ పురపాలక సంఘం చైర్మన్ జంగం గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ ఈ ఆధునిక స్కానింగ్ యంత్రం గర్భంలోని శిశు వు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. బాన్సువాడ ఎం సి హెచ్ లో నెలకు 350 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. ఇందులో 60 శాతం సాదారణ ప్రసవాలు. ఈఎంసిహెచ్ బాన్సువాడ నియోజకవర్గంతో పాటుగా జుక్కల్, ఎల్లారెడ్డి, బోధన్ నియోజకవర్గ ప్రజలకు ఉపయోగంగా ఉన్నది. మౌళిక సదుపాయాలు పెంచడం, ఆధునిక పరిక రాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలలో డెలి వరీల సంఖ్య భారీగా పెరిగింది. గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తీసుకురావడానికి అమ్మ ఒడి వాహనం 102 అందుబాటులో ఉంటుంది. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అంది స్తుండడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండి సాధారణ ప్రస వాలు పెరిగాయి. ఈ కార్యక్రమంలో వైద్యులు టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన సరుకులను పరిశీలించిన సర్పంచ్

**బాన్సువాడ టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త**

హనుమాజీపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన సరుకులను శనివారాం గ్రామ సర్పంచ్ సుభాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం మెరుగుపరిచే విధంగా ప్రతిరోజు అందిస్తున్న మధ్యాహ్న భోజనం సరుకులను పరిశీలించడం జరిగిందని ముఖ్యంగా నేటి బాలలే రేపటి పౌరులని ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యంగా వారికి ప్రతిరోజు ప్రభుత్వ అందిస్తున్న భోజనాన్ని నాణ్యతతో ఉండే విధంగా ఏజెన్సీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థికి రాజ్యాంగంపై అవగాహన

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థికి రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని %జూ×% పిలుపు నిచ్చింది. జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. భారత దేశ రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాల 11 నెలల 8 రోజుల కసరత్తు అనంతరం రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించిందన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**బాన్సువాడ, నవంబర్ 26, ప్రభాతవార్త**



ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. సంద ర్భంగా నసురుల్ల బాద్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి పాలాబి షేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు చందూరి హనుమాన్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరం కూడా భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి ఎందుకంటే ఈ రాజ్యాంగం కారణంగానే ప్రతి ఒక్కరం కూడా సుఖ సంతోషాలతో ఉండగలుగుతున్నాం అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవంబర్ 26ను భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తుంది పంచ తీర్థాల పేరిట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంబంధించిన స్థలాలను అభివృద్ధి చేస్తున్నందుకు నరేంద్ర మోడి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను బిజెపి మండల అధ్యక్షుడు చందూరీ హన్మండ్లు దళిత మోర్చ మండల అధ్యక్షుడు టేకుర్ల శేఖర్ ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శంకర్ గంగాధర్ గుప్తా కిషన్ మోర్చమండల అధ్యక్షుడు పేర్కా రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా నవాతే ప్రతాప్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రతి ఒక్క వర్గానికి రాజ్యాంగంలో సమానమైనటువంటి రూపకల్పన చేశారు.



## 'బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి'

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గైని గంగాధర్ పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉద్యోగాలు లేకుండా రిజర్వేషన్ అడ్డుకోవాలని వ్యతిరేకి స్తున్నామన్నారు. ప్రతి పల్లెలో చైతన్య సమావేశాలు పెట్టి కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని వెల్లడించారు.

# ఆరోగ్యవంతమైన సమాజ రూపకల్పనలో ఆశా వర్కర్ల పాత్ర కీలకం

## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి





**బాన్సువాడ నవంబర్ 26 ప్రభాతవార్త**

ఆరోగ్యవంతమైన సమాజంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమైందని తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తెలిపారు. పట్టణంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో జరిగిన "సమగ్రమైన ప్రాధమిక ఆరోగ్య సంరక్షణ" పై శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి.పాల్గొన్న డి ఎం హెచ్ ఓ లక్ష్మణ్ సింగ్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బాన్సువాడ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాస్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు. మూడు రోజులు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజం రూపకల్పనలో క్షేత్ర స్థాయిలో పనిచేసే ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం ల పాత్ర ముఖ్యమైనది. ప్రాధమిక అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ముందస్తుగానే చికిత్స తీసుకుని నయం చేసుకోవచ్చు. ఆరోగ్యవంతమైన సమాజం ఉండాలంటే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి. మంచి పౌష్టికాహారం అందిస్తే తల్లులు ఆరోగ్యంగా ఉండి పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా పుడతారు. గతంలో 100 శాతం సహజ ప్రసవాలు జరిగేవి. కానీ మారిన పరిస్థితులలో సీజరీయన్ లు పెరిగాయి. పేద మహిళలకు సీజరీయన్ జరిగితే, సైడ్ ఎఫెక్ట్స్ తో కష్టపడి పనిచేయలేరు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆసుపత్రులలో సహజ ప్రసవాలు పెరిగాయి. గత కొంత కాలంగా 80 శాతంగా ఉన్న సీజరీయన్ల సంఖ్య 40 శాతానికి తగ్గింది. దీనిని జీరో శాతానికి తీసుకురావాలి. డిసెంబర్ నెల నుండి గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కూడా అందిస్తారు. బోర్ల నీళ్ళు మంచివి కావు, మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేస్తున్న మంచినీళ్ళు తాగే విదంగా ప్రజలకు తెలియజెప్పాలి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దావుద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





**నస్రుల్లాబాద్, నవంబర్ 26, (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అందరూ ప్రతిజ్ఞ చేశారు 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించడం జరిగింది నాయ సాంఘిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛ భావన. భావ ప్రకటన. నమ్మకం విశ్వాసం గౌరవం సమానత్వం అవకాశాలను పెంచుట వ్యక్తి హెూదా జాతి ఐక్యత సమగ్రతను పెంచుట రాజ్యాంగం ఉద్దేశం రాజ్యాంగానికి గౌరవించడం మన అందరిదీ కర్తవ్యం దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవం చైర్మన్గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంపిక చేశారు ఈ కమిటీ ఎందరో మేధావులతో కలిసి రాజ్యాంగం రచన అనేది 9 డిసెంబర్ రాయడం జరిగింది భారత రాజ్యాంగం దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉల్లెంగ రాములు, గౌరవ అధ్యక్షులు బాల సాయిలు, మామిడి భూమయ్య, కమిటీ సభ్యులు ఉల్లెంగ సాయిలు, సంగయ్య , శివకుమార్, కిరణ్ కుమార్, గంగారం, సందీప్, దేగల ఈరయ్య, ఉలేంగ గోపి, దళిత మహిళ సోదరీమణులు ఉల్లెంగ లక్ష్మి, గలెంక గంగమణి, లత పాల్గొన్నారు.

# వెళ్లి పోయావా స్నేహితుడా..





**కోటగిరి, ప్రభాతవార్త**

రోజు రోజుకు రక్త సంబంధాలు స్నేహ సంబంధాలు కనుమరుగవుతున్నాయి మానవత్వం మంట కలిసి పోతున్న ఈ రోజులలో మూగ జీవాలు మాత్రం మనుషుల కంటే మేమే నయం అనిపించు కుంటు జాతి భేదాలు లేకుండా స్నేహమంటే ఏమిటో నిరూపిస్తూ మనుషులకంటే ఆదర్శంగా నిలుస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా నూతనంగా ఏర్పడ్డ పోతంగల్ మండల కేంద్రంలో లేగదూడ,శునకంల స్నేహ బంధం ఇందుకు నిదర్శనం గత కొన్ని రోజులుగా ఇవి రెండు ఎంతో కలిసి మెలిసి జాతి భేదం లేకుండా ఆడుకుంటూ వుండేవి వీటితో పాటు ఇంటిలోని చిన్నారులు కూడా లేగదూడతో శునకంతో ఆడుకునేవరని నవీన్ తెలి పాడు. శుక్రవారం తెల్లారుజామున లేగదూడ డ్రైనేజ్ లో పడి మృతి చెంది ఒదని దానిని గ్రామ శివారులో కననం చేసేందుకు వెళ్లగా మున్న అనే తమ పెంపుడు కుక్క ఆటో వెంట శివారు వరకు పరుగెత్తుకుంటూ వచ్చిం దని ఈ సంఘటన చూసినా తమకు ఎంతో బాధ కలిగిందని యజమాని రమేష్ తెలిపాడు. మూగ జీవలైన వాటి స్నేహం చూస్తే ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టుకోవాల్సిందే తన స్నేహితరాలి కోసం శునకం గ్రామ శివారు వరకు ఆటోను వెంబడిస్తూ వచ్చి తుది వీడ్కోలు తెలిపిందని మనుషులకన్నా జంతువులే నయం అని పలువురు గ్రామస్థులు అంటున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

**నస్రుల్లాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త**



నసురుల్లాబాద్ మండలం నసురుల్లాబాద్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు గుండవార్ బాలకృష్ణ గుండెపోటుతో ఆకాలగా మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, నసురుల్లాబాద్ గ్రామానికి చేరుకొని మృతుడు గుండావర్ బాలకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి కల్పించాలని స్పీకర్ అన్నారు. స్పీకర్ మాట్లాడుతూ ఆయన మృతితో టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు కలిగిందన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు మరవలేనివని అన్నారు.స్పీకర్తో పాటు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరిక శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి, కంది మల్లేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ అరిగేసాయిలు ,వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా తెరాస మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**బోధన్, నవంబర్26 ప్రభాతవార్త :**

బోధన్ మండల తెరాస పార్టీ అధ్యక్షుడు గోగినేని నర్సన్న జన్మదిన వేడుకలను తెరాస ఆధ్వర్యంలో శనివారం జాడీ జమాల్ పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆనందోత్సాహాల నడుమా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు గంగారెడ్డి, శరత్, ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరావు దేశాయ్, వైస్ చైర్మన్ షకీల్, సొసైటీ ఛైర్మన్ ఆంతయ్య, మండల యువజన అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు మేడి రవి, యువజన ప్రధాన కార్యదర్శి మజార్ ఆలీ, గ్రామ తెరాస అధ్యక్షుడు గోపి, సర్పంచులు నానా పటేల్, నాగయ్య, శంకర్, తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**బోధన్, నవంబర్26 ప్రభాతవార్త :**

ఎడపల్లి మండలంలోని మంగళ్ పాడ్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం 73 సం. పూర్తి సందర్భంగా ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మంగళ్ పహాడ్ గ్రామం లోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ పోశెట్టి, దూపల్లి సొసైటీ డైరెక్టర్ రవికుమార్ ల చేతుల మీదుగా చిన్నారులకు పండ్లు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోచయ్య, వీర్ల సతీష్, సాయి కుమార్, సాయిలు, మహేష్, నరేష్, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు

**బోధన్, నవంబర్26 ప్రభాతవార్త :**

బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామానికి చెందిన పద్మ అనారోగ్యంతో బాధపడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భారమై బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ ను సంప్రదించడం జరిగింది. ఇందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే షకీల్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,50,000 రూపాయలను మంజూరు చేయించి, మంజూరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందింపజేశారు.

## హెల్ప్ డెస్క్ ప్రారంభించిన సీపీ



**నిజామాబాద్ సిటీ – ప్రభాతవార్త:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ల సిబ్బందికి ఉమెన్స్ హెల్ప్ డెస్క్ శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కే ఆర్ నాగరాజు ప్రారంభించారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపి నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నరన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మహిళల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అపదలో, సంక్షోభంలో ఉన్న పిల్లలను గురించి చైల్డ్ లైన్ 1098 కు సమాచారం అందించి సంప్రదించాలని, మహిళలు, పిల్లలు ఏ విధమైన హింసకు గురైన ఉమెన్ హెల్ప్ లైన్ 181 ను సంప్రదించాలని కోరారు. మహిళల భరోసాకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**ప్రభాతవార్త, జక్రాన్పల్లి:**

జక్రాన్ పల్లి మండల ప్రజా పరిషత్ ఆవరణలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సంవిధాన్ దివాస్ ను పురస్కరించుకొని ఎంపీపీ కుంచాల విమల రాజు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మనందరికీ ఆదర్శమని, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, కో ఆప్షన్ నెంబర్ అక్బర్ ఖాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కుక్కర్ పేలి బాలికకు గాయాలు

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ఎడపల్లి మండల కేంద్రంలోని 88 నెం అంగన్వాడీ కేంద్రంలో ఆయా నిర్లక్ష్యంతో కుక్కర్ పెలింది. శనివారం జరిగిన ప్రమాదంలో వేడి నీళు పడి అనుశ్రీ అనే బాలిక పై పడటంతో గాయాలు పాలైంది. ఆమే ను వెంటనే బోధన్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమా చారం. అయితే ఈ ప్రమాదం అంగన్వాడీ ఆయా నిర్లక్ష్యమే కారణమని బాలిక తల్లిదండ్రులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారకులైన అంగన్వాడీ కేంద్రం లో పనిచేస్తున్న సిబ్బంది పై విచారణ జరిపి కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఆశాఖ అధికారిణి ఐసిడిఎస్ అధికారిణి వినోద వివరణ కోరగా విచారణ జరుపుతున్నట్లు ఆమే తెలిపారు.



## ముగిసిన పోడు భూముల గ్రామసభలు



**బాన్సువాడ టౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త**

బాన్సువాడ నియోజకవర్గంలోని కొనపూర్ గ్రామంలో ఆదివారం పోడు భూముల గ్రామసభ ముగిసింది. గ్రామములో పోడు భూముల సర్వే ముగింపు, గ్రామ సభ సర్పంచ్ వెంకటరమణ దేశముఖ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదట సీఎం.కెసిఆర్, పోచారం శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక.ధన్యవాదములు. తెలుపడం జరిగింది. పోడు భూముల సర్వే లో అర్హత పొందిన. లబ్ధిదారుల.ను గుర్తించి. వాటిని. ఎఫ్ ఆర్ సి కమిటీ ద్వారా ఆమోదం పొందినా లబ్ధిదారుల అర్జీలను. పై. కమిటీకి పంపడం. జరిగింది. గ్రామ సభకు. స్పెషల్ ఆఫీసర్. ఏపిఓ.మల్లేష్ . ఏఈఓ. మీన మేడం. గ్రామ పంచాయతీ. కార్యదర్శులు ,ఎఫ్ ఆర్ సి కమిటీ అధ్యక్షులు. కార్యదర్శులు మెంబర్లు. ఎంపీటీసీ. ఉప సర్పంచ్. వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు. కాధ్లాపూర్. పులిగుండు సర్పంచ్.లు కార్యదర్శులు. గ్రామస్థులు. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రభాతవార్త, జక్రాన్పల్లి:**

మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన మందుల గంగాధర్ కు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ 14,500 చింతలపల్లి ప్రశాంత్ కు రూ, 16,000 వేల రూపాయ ల చెక్కులను శనివారం ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశానుసారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ మస్కు తిరుపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పోగుల భాస్కర్, టిఆర్ఎస్ యూత్ నాయకులు క్యాతం రాజారెడ్డి, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## దక్షిణ ప్రాంగణంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**బిక్కనూరు, ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక బిటిఎస్ చౌరస్తా వద్దఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీకాంత్గౌడ్, కిషన్ ,డాక్టర్ రాజేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైటింగ్ మంజూరు



**బిచ్కుంద : ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కొరకు నిధులు 12 కోట్ల రూపాయలతో 2.8 కిలోమీటర్లు, 50 బై 50 ఫీట్లతో డబల్ రోడ్డు బిచ్కుందలో మంజురు కావడంతో తెరాస నాయకులు బాణ సంచాలతో మిఠాయిలతో సంబరాలు జరిపారు. జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి మన జుక్కల్ శాసనసభ్యులు హను మాన్ సిందే తోనే జుక్కల్ అభివృద్ధి చెందుతుందని. బిచ్కుంద మం డల అధ్యక్షులు అశోక్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి నాల్చర్ రాజు, సొసైటీ చైర్మన్ నాల్చారి బా లాజీ, మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ పటేల్, బసవరాజ్ పటేల్, మం డల తెరాస పార్టీ అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, చేతన్, పోతుల అరుణ్, మాణిక్, విశాల్ తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం అందించేందుకు కృషి చేయాలి



**బోధన్, నవంబర్26 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి పేర్కొన్నారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన సాలూర మండల కేంద్రంలోని ఆసుపత్రి సిబ్బందితో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సావిత్రి, డిప్యూటీ డిఎంహెచ్ఓ విద్యతో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే షకీల్ సహకారంతో ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లనీయకుండా ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా నిరుపేద గర్భిణీలకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మాజీ మండల కో ఆర్డినేటర్ బుద్ధె రాజేశ్వర్, ఎంపీటీసీ కండెల సవిత, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలులో పెద్ద మల్లారెడ్డి సొసైటీ ముందంజ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, అయ్యవారిపల్లి, మల్లు పల్లి,ఇసన్నపల్లి,భగిర్తిపల్లి గ్రామాలలో రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి సేకరించడం జరిగిందని సింగిల్ విండో సొసైటీ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలగోని రాజా గౌడ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ గతంలో నష్టాల్లో ఉన్న సింగిల్ విండో సొసైటీని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహాయంతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని ఆయన వివరించారు. సింగిల్ విండో సొసైటీ పరిధిలోని ఆరు గ్రామాల రైతులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. సొసైటీ పరిధిలో 6 కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్నాయని మరో 40 వేల క్వింటాళ్ల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# రణ రంగంగా మారిన బంజారుల ఆందోళన





**ఇందల్వాయి, ప్రభాతవార్త, 26 నవంబర్**

నిజామాబాద్ ఇందల్వాయి మండలం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బంజారా సేవాలాల్ సమితి నాయకులు సాయిబాబా మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీ తీసి అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించారు బంజరుల ఆరాధ్య దైవమైన సేవా లాల్ మహారాజ్ దుర్గ మాత తమకు ఎంతో ప్రతిష్టకమైన ఆరాధ్య దేవు డైనటువంటి తమ నిర్మించుకున్న గద్దెను మైనారిటీ గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేయడం పట్ల తాము ఈ యొక్క ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు తమకు తెలిసిన సమాచారం ప్రకారం ముస్లిం సోదరులు కూల్చి వేసినట్టుగా వారు ఆరోపించారు అనంతరం బంజారా సేవాలాల్ నాయకులు మోహన్ నాయక్ తుకారం మాట్లాడుతూ తమ ముస్లిం సోదరులకు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తామని ఎంతో ఆరాధ్య దైవంగా అల్లాను కూడా పూజిస్తాము కందూర్లు పెద్దగుట్ట బడేపాడు కు కూడా మావి ఎన్నో మొక్కులు పండగలు చేస్తాము కానీ వారు మాత్రం మా పట్ల మాకు ఎలాంటి దురుద్దేశం లేనటువంటి ఆలోచన లేవని వారన్నారు కానీ ముస్లిం సోదరులు బంజారా సేవాలాల్ పైన కక్షగట్టి అనంతరంగా గద్దెలు కూల్ చేయడం పట్ల తాము చాలా బాధపడుతున్నామని ఇలాంటి పరిస్థితుల్లో మత విద్వేషాలను ప్రేరేపిస్తున్నట్లు తెలుస్తుంది అని అన్నారు అలాగే ఆయన ఇలాగే ముస్లిం సోదరులు మా పట్ల మత విద్వేషాలను ప్రేరేపిస్తే గ్రామస్థాయి నుండి మండల స్థాయి మరియు జిల్లా స్థాయి రాష్ట్రాలకు వారు బంజారా సేవాలాల్ నాయకులు బంజారాల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బంజారా సేవాలాల్ నాయకులు కు అదుపులోకి తీసుకోవడానికి నానా తంటలు పడ్డారు కానీ వారు శాంతి భద్రతల పట్ల పోలీసులు విప్లయాత్నం చెందారు ఎస్పిడిఎస్పి స్థాయి అధికారులు రావడం మండి పట్టు పట్టారు స్థానిక ఎమ్మార్వో తాసిల్దార్ రోజా ఘటన స్థలానికి హాజరై వారిని సంజాయించే ప్రయత్నం చేశారు కానీ వారు నిర్థాయస్థ కాలం 24 గంటల లోపే తమకు జెండాలు గద్దె జండాలు పెట్టే గద్దె కట్టి అక్కడ జెండాని స్థాపిస్తే మా యొక్క పోరాటం విమర్శించుకుంటామని వారు అన్నారు తాసిల్దార్ మాట్లాడుతూ పై అధికారులను మీ యొక్క విషయం తెలియజేస్తానని తమకు సమయం ఇవ్వాలని తెలిపారు పై అధికారులు సూచన మేరకు ఆ యొక్క ఘటన స్థలాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చినప్పటికీ వారు శాంతింప చేయలేదు ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మోహన్లాల్ నాయక్ తుకారం అంబర్ సింగ్ కుమార్ నాయక్ చందర్ నాయక్ బలరాం నాయక్ మోజీరం నాయక్ రమేష్ నాయక్ నాగేష్ కిషన్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మద్నూర్ : ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రము లో గల మైతిలి ఫంక్షన్ హాల్లో మెనూర్ రిటైడ్ ఏంఇఓ మారుతీ గురుతి కుమారుని, గురు పంక్షన్ హల్లో అవల్గవ్ కైలాష్ పటేల్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హనుమంత్ షిండే వధువరులకు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అద్యక్షులు సంగమేశ్వర్, ఉపాద్యక్షులు హన్మంత్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ పాటిల్ ,అవల్గవ్ సర్పంచ్ శాంతెశ్వర్, ఎంపిటిసి సాయిలు,నాయకులు గోవింద్ కార్యకర్తలు ఉన్నరు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పెద్ద కొడపగల్, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని చిన్న తక్కడ పల్లి గ్రామంలో పవిత్ర కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాల ధరించి కటోర మైన నియమ నిష్ఠలతో దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాము లకు పెద్ద కొడప్ గల్ సొసైటీ డైరెక్టర్ బెలిగే సుభాష్ స్వామి, బీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిచ్కుంద అయ్యప్ప సేవ సమితి అధ్యక్షుడు ఆస్పత్ వార్ అశోక్ స్వామి, హాజీ బాల్రాజ్, స్వామి, ప్రేమ్ స్వామి రమణ స్వామి, పవుడే మల్లికార్జున స్వామి ,నాగరాజ్ స్వామి, సాయి స్వామి , హనుమంతరావు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ విద్యార్థులే ఆయాలు..?

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలం గండివేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతోనే ఉడిపిస్తున్నారని విద్యార్థులు చెప్తున్నారు. ఉదయం ఒక సారి, సాయంత్రం ఒక సారి రెండుసార్లు ఉడిపిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా వంటకు సరిపడా నీటిని కూడా విద్యార్థులతోనే తెప్పిస్తున్నరని విద్యార్థులు చెపుతున్నారు.



## ఫిట్నెస్ లేని పాఠశాల వాహనాలపై చర్యలు తీసుకోవాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నారని ఆరోపిస్తూ శనివారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సంజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పరీక్షల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని. అలాగే ప్రవేట్ పాఠశాలల బస్సులు ఎక్కువ స్పీడుగా బస్సులు వెళ్లడం వలన గతంలో ప్రమాదాలు సంభవించాయని, వెంటనే ప్రైవేట్ పాఠశాలలో ఉన్నటువంటి బస్సుల ఫిట్నెస్ ని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎండి సమీద్ ఖాన్ కో కన్వీనర్ దత్తాత్రేయ కళాశాల ప్రెసిడెంట్ అజయ్ బన్నీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**బోధన్, నవంబర్26 ప్రభాతవార్త :**

బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు సముదాయ భవనంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, ప్రభుత్వ న్యాయవాది నందకుమార్, న్యాయవాదులు నరేష్ కులకర్ణి, అడ్లూరి శ్రీనివాస్, గైని ధర్మయ్య, లక్ష్మీనారాయణ జామన్కర్ శ్రీనివాస్, నాయక్ సాయిలు, డాక్టర్ సమ్మయ్య, ఉద్యోగులు రాజయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

**భిక్కనూర్, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పై తగు చర్యలు తీసుకోవాలని బిడిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. శనివారం పాఠశాల వద్ద ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలకు వెళ్లడం జరిగిందని పాఠశాలలోకి ఎవరు రావద్దని ఎలాంటి ప్రసంగాలు చేయవద్దని పాఠశాల హెచ్ఎం శైలజ చెప్పడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం గురించి చెప్పడానికి వీల్లేదు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

## యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి



**డిచ్పల్లి ప్రభాతవార్త 26నవంబర్**

రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి గారికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని, నూతన కోర్సుల ప్రవేశపెట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. యూనివర్సిటీలో నూతన గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం నిర్మించాలని, కంప్యూటర్ ల్యాబ్లు ప్రిపేర్ చేయించాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఇంజనీరింగ్, ఇంటిగ్రేటెడ్ లా మరియు %దీ.జూవం, వీ.జూవం%, కోర్సులు ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది. విద్యార్థి నాయకులు యూనివర్సిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించమని అడిగితే నిరసన వ్యక్తం చేస్తే వారిపై కేసులో పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇచ్చిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జ్ ఎర్రం సురేష్, ఇందూరు విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గజేందర్ మరియు నాయకులు సాయి కృష్ణ, మనోజ్, అరుణ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలన

**ప్రభాతవార్త, జక్రాన్పల్లి:**



జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీ ఉపాధి హామీలో భాగంగా సీసీటీ పనులను పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మణ్, ఎంఇడీవో మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేస్తే 200 వరకు కూలీ లభిస్తుందని ఉపాధి కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దివ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నర్సయ్య ,కారోబర్ మోహన్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**భిక్కనూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజు నవంబర్ 26 ను విద్యార్థుల మధ్య సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అంబేద్కర్ చిత్రపటానికి పూళమాలు వేసి మాట్లాడుతూ విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఎన్నికల ప్రక్రియ కోసం అవగాహన సదస్సులు ఎన్నికలు జరిగే విధి విధానాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరుకు తోట దగ్ధం



**లింగంపేట, ప్రభాతవార్త, 26నవంబర్**

లింగంపేట మండలం పరిధిలో పరమళ్ళ మాలోత్ తండా కు చెందిన మాలోత్ రవి %బా/రా% శంకర్కు చెందిన రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో చెరుకు తోటను పండిస్తున్నాడు ఈ యొక్క చెరుకు తోట కోతకు వచ్చిన టైంలో అనుకోకుండా గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో మా యొక్క చెరుకు తోటను దగ్ధం చేయడం జరిగింది సుమారు రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం జరిగిందని బాధితుడు మీడియా ద్వారా తెలపడం జరిగింది. కావున ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించగలరని మీడియా ద్వారా కోరుతున్నాను ఉండడానికి ఇల్లు లేదు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు ఫైర్ ఇంజన్ అధికారులు వచ్చి మంటలు ఆర్పడం జరిగింది అలాగే పంచనామ కూడా చేయడం జరిగింది ఈ యొక్క బాధితులు ఈ రవి వారి భార్య తో సహా రోజు కామారెడ్డి పట్టణంలో కూలీ పనికి వచ్చి చేసుకుంటారు కోతకు వచ్చిన టైంలో ఇలా దగ్ధం చేయడం ఇలా జరిగిందని బాధితులు వాపోతున్నారు.

## చేప పిల్లల పంపిణీ

**చందూర్, ప్రభాతవార్త :**

చందూర్ మండలం లోని లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం రోజున స్థానిక సర్పంచ్ బోడ్డోల్ల సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో 40000 వేల చేప పిల్లలను మాసం చెరువులో వదిలారు. సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మత్స్యకారులకు, ముదిరాజ్ లకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి వారికి జీవనాధారమైదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోటగిరి అశ్విని సాయిలు, లింగేశం, గోంగటి గోపి మరియు పెద్ది రాజు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**ఇందల్వాయి, ప్రభాతవార్త**

ఇందల్వాయి మండలంలోని మండల వికలాంగు ల సంఘం ఏర్పాటు చేసుకొని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3రోజు జరిగే కార్యక్రమం ఆ తర్వాత కూడా వారం రోజులపాటు జరిగే కార్యక్రమంపై ఈరోజు ఇందల్వాయి మండల కేంద్రంలో సాయిబాబా ఆలయంలో మండల ప్రతినిధులు సమావేశం జరరిపినము ఈ యొక్క సమావేశంలో మండల కేంద్రంలో పెద్ద మొత్తంలో వికలాంగుల దినోత్సవం జరపాలని దానికి వివిధ నాయకులు దాతలను సంప్రదించి కార్యక్రమ నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వానికి మేము తెలియజేయునది ఏమనగా ప్రభుత్వం మరి ఈసారి స్పందించి మా యొక్క అంతర్గత అధికారుల ఉత్సవాన్ని అధికారిక జరపడానికి నిర్ణయించింది అయినప్పటికీ అది పెద్ద మొత్తంలో కాకుండా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో మాత్రమే చేస్తున్నారు మరి జిల్లా కేంద్రం గానీ రాజధాని కి హైదరాబాదుకు గాని వికలాంగులం వెళ్లలేం కాబట్టి ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తే బాగుండేది కానీ ప్రభుత్వం అలా చేయలేదు జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఇంకా సమయం ఉంది కాబట్టి ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఈ కార్యక్రమాన్ని మండలాల వారిగా నిర్వహించి



అందరూ వికలాంగులు పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించి ప్రభుత్వానికి పత్రిక మరియు మీడియా ద్వారా విన్నవించుకుంటున్నాం అలాగే మరి దివ్యాంగుల దినోత్సవం జరపడమే కాకుండా మాకు ఉన్న హక్కులు చట్టాలని కఠినంగా అమలుపరిచి ఆర్థికంగా మాకు ప్రభుత్వం అన్ని విధాల అండదండలుగా ఉండాలని మేము ఈ పత్రిముఖంగా కోరుకుంటున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ కుంట మహిపాల్ ఇందల్వాయి మండల అధ్యక్షులు శ్రీ ఎరుగు శ్రీనివాస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కుమ్మరి జమున పోసాని కుంట జమున చిన్నమ్మి అంకం గంగాధర్ ఇమ్మడి సాయిలు వివిధ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలెపు రాజును సన్మానించిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



అర్మూర్ అసెంబ్లి కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన పాలేపు రాజుని సన్మానించి, అభినందించిన బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్త నుంచి మంచి లంజలుగా ఎదుగుతూ నేడు అసెంబ్లీ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ లక్ష్యం సాధారణ స్థాయి కార్యకర్తను ఉన్నత స్థాయికి ఎదిగించడమే పార్టీ యొక్క లక్ష్యంగా ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జివి నర్సింహ రెడ్డి , జిల్లా కార్యదర్శి సురేందర్ , దళిత మోర్చా పార్లమెంట్ కన్వీనర్ నల్ల రాజారాం , దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ , మాక్లూర్ మండల అధ్యక్షులు కాళ్లగడ్డ వినోద్ , అర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ , బీజేపీ నాయకులు గంగా చరణ్, అర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి విజయ్ , భుపేందర్, రాజ్ కుమార్, ప్రసాద్, శ్యామ్, యోగిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం

**గాంధారి, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది . 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ,ఓటర్ కార్డు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్ కార్డు లో ఏమైనా మార్పులు ఉంటే చేసుకోవాలని తెలిపారు. అన్ని స్పెషల్ క్యాంప్స్ గాంధారి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఎన్.గోవర్ధన్, బి. ఎల్. వో. లు., సాయిలు ,సాయి ప్రసాద్ ,రాజు, బాల్ సాయిలు, ప్రేమ్ ,ఓటర్ నమోదు స్పెషల్ క్యాంప్స్ గాంధారి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరిగింది.




## తెరాస పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**రుద్రూర్, నవంబర్ 26, ప్రభాతవార్త**

తెరాస పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైందని బాన్సువాడ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి అన్నారు శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల 50 మంది లబ్ధిదారులకు ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, జడ్పిటిసి నారోజీ గంగారంలతో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ఆయన కొనియాడారు ఇప్పటి వరకు రుద్రూర్ మండలానికి 909 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందించామని పేద ప్రజలకు మేన మామా గా సీఎం కెసిఆర్ ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు సీఎం కేసీఆర్ చొరవతో కేవలం బాన్సువాడ నియోజకవర్గంలో పదివేల డబుల్ బెడ్ రూమ్ లను అందించిన ఘనత స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దేనని ఆయన కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని డా"బి అర్" అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మెడిసిన్ లో ఎంబిబియస్



సీటు సాధించిన చిక్కడపల్లి గ్రామనికి చెందిన నక్క ఐశ్వర్యను పోచారం సురేందర్ రెడ్డి శాలువతో సన్మానించి అభినదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేంధర్, జడ్పీటీసీ నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, మండల పార్టీ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము, తెరాస పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, తహసిల్దార్ ముజీబ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల తెరాస నాయకులు, లబ్ధిదారులు పార్టీ కార్యకర్త నాయకులు తదితరులు పాల్గొన్నారు.